Reg. No. 1118.

Founder : K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా.

Editor : S. SAMBHU PRASAD.

Vol. 29. * ANDHRA PATRIKA, MADRAS, SATURDAY, 12-12-42 * No. 227

జాతీయప్రభుత్వమే అన్నిసమస్యలను తృప్తికరముగ పరిష్కరింపగలదు : నేటి ప్రభుత్వవర్గానికి ప్రజలమద్దతు లేదు.

బొంబాయిలో మహారాష్ట్ర వర్తకసంఘం విజ్ఞప్తికి సర్ యన్. సర్కారుగారి జవాబు

బొంబాయి, డిసెంబరు 11:—

నేటిదినం బొంబాయిలో మహారాష్ట్ర వర్తకసంఘపు విజ్ఞప్తికి ప్రత్యుత్తర మిచ్చుచు ఇండియావ్రభుత్వం వాణిజ్యసభ్యుడు సర్ నళినీరంజన సరాగారుగారు జాతీయప్రభుత్వము లేని లోపమువల్ల కొన్ని ముఖ్యమగు సమస్యలను తృప్తికరముగ పరిష్కరింప వీలులేకున్నదని తెలియబరచిరి

వాణిజ్యసంఘాధ్యక్షుని ప్రసంగము

వాణిజ్యసంఘాధ్యక్షుడగు దహానుకర్ గారు వాణిజ్యసభ్యుని నాహ్వానించుచు పరిక్రమలకు కావలసిన మంచిధాన్యములను, ముడిసరకులను తెప్పించు సమస్యవిషయమై ప్రస్తావించి ఇండియాప్రభుత్వములో ముఖ్యశాఖయగు వాణిజ్యశాఖ నిర్వహించు ప్రథమ అనధికార వాణిజ్యశిఖామణి యనుటచేత, సర్కారుగారు తమలో నొక్కడనియు, గాంధీతవర్తకవ్యాపారములను ప్రోత్సహించుటకు సర్కారుగారు సర్వవిధముల తోడ్పడునని వర్తకులు లాశించుచున్నారనియు చెప్పెను.

సర్కారుగారి ప్రత్యుత్తరము

వాణిజ్యసభ్యుడు ఈ క్రిందివిధముగా ప్రత్యుత్తర మొసంగెను:—

అనధికారిగా నున్నప్పుడు నేను భారతదేశ క్షేమమున కెట్లు పాటుపడుచుంటినో యిప్పుడుగూడ అట్లే పాటుబడగలను. వీలైన అన్నిమార్గములద్వారా యిట్లు చేయ నేను ప్రయత్నించుచున్నాను.

జాతీయప్రభుత్వము లేకపోవుటవల అనర్థము

కొన్నిసమస్యలను జాతీయప్రభుత్వము మాత్రమే చక్కగా పరిష్కరింపగలదని మీకు తెలియనిదేమున్నది. ఇట్లనుటచేత, జాతీయప్రభుత్వము క్రింద పనిచేయునప్పుడు చేయదగిన సహాయమంతగాను నిష్ప్రయోజనము చేయలేకపోయినను, ప్రస్తుత స్థితిగతులలో నా కెంతవర్తకసౌకర్యాభివృద్ధి కాని, వాణిజ్యాభివృద్ధికాని తోడ్పడ ప్రయత్నింతును.

ప్రజల మద్దతు లేదు

భారీయెత్తున ధరలను, సప్లయిలను కంట్రోలుచేయుటవలన కొన్ని దేశములు ప్రయత్నించెను. ఈ ప్రయత్నములు పూర్తిగా ఫలప్రదమైనవా, కొంతవరకు ఫలప్రదమైనవా అను ప్రమేయము వారు పెట్టుకొనలేదు. ఏ దేశములోను ఈ ప్రయత్నములు పూర్తిగా ఫలప్రదము కాలేదని మాత్రము యిచ్చుట చెప్పదగును. ఇట్టి దేశములన్నిటి యందు స్వపరిపాలన యుండెను. ఇట్టి దేశములలో ప్రజల ప్రభువులవారికి అండగ నుండుటచేత ఆయా ప్రభుత్వములు గొంచు నిర్ణయములన్నియు అమలు చేయబడును, కాని మాకు ప్రజల మద్దతు లేకపోవుట ఒక లోటుగా నున్నది. తమకు గల లోటుబాటులను ప్రభుత్వమువారు బాగుగా నెరింగియే యున్నారు. వనరు, కష్టములను తొలగించుటకు ఇంకా నూ ప్రభుత్వమువారు తమ చేతనైన దంతయు చేయుచున్నారు. ఇకపుంగు చేయగలగు ఆహారపదార్థముల అవసరము మొక్కువగా నేర్పడిన లేవుపటగాలు సహాయార్థము ఆస్ట్రేలియానుండి గోధుమలు తెప్పింపప్రయత్నించుచున్నాను.

అక్రమ లాభాలు

వర్తకులు సరుకులుకొని అక్రమముగా స్వలాభమునకై అమ్ముకొనుపద్ధతిని రూపుమాపవలెను. వర్తకులు తమలాభము చూచుకొనుచు, ప్రజల క్షేమముగూడ కనిపెట్టి యుండవలెను.

స్వలాభమునకు హద్దుండవలెను

వర్తకులు సరుకులు విశేషముగాకొని వానిని అక్రమముగా స్వలాభమునకై అమ్ముకొనుచున్నారు. ప్రతివారు స్వలాభమును మరచిరావలెనని నేను చెప్పను. కాని ప్రస్తుత సమయమున ఈ స్వలాభాపేక్షకు కొంత హద్దుండవలెను. (అ. ప్రె)

విదేశాలకు దక్షిణాఫ్రికా సేనలు

కేపుటవును, డిసెంబరు 11:—

ఉత్తరాఫ్రికా యుద్ధరంగంలోనియుద్ధం పూర్తియైనతర్వాత బ్రిటిషు దక్షిణాఫ్రికా సేనలు ఆఫ్రికా ఖండులోగాక ఖండాంతర యుద్ధరంగములకు గూడా పంపుటకై అనుమతించవలెనని పార్లమెంటును కోరదలుచునని జనరలు స్మట్సుగారు నేడు వ్రకటించిరి.

బర్మావై దండయాత్రకు ఆటంకం

భారతదేశములోని అశాంతి

న్యూయార్కు, డిసెంబరు 12:—

అమెరికాలోని ఇండియాలీగు ప్రెసిడెంటు అస. జే. జే. సింగుగారు యీ క్రింది రీతిగా తమ అభిప్రాయములను ప్రకటించుచు, భారతదేశములో వార్తలను నిరోధించుట చాలా గర్హింపదగినయున్నదని చెప్పిరి.

భారతదేశ రాజ్యాంగ సమస్యలను పరిష్కరించి సమాధానపద్ధతిని నిర్ణయించినయెడల, మిత్రరాజ్యాలకు భారతదేశప్రజలతోడ్పాటు పూర్తిగా లభించేది మిత్రసేనలు బర్మాపైకి దండయాత్ర సాగించేది. ఇంతవరకును బర్మాపైకి బ్రిటిషు సేనలు దండయాత్ర సాగింపలేకపోవుటకు భారతదేశంలోని అశాంతియే ఒక ముఖ్యకారణమని నా అభిప్రాయము.

టూనీసియాలో కొత్తజర్మను ప్రయత్నంభగ్నమైనది

మెడ్జెజ్ ఎల్ బాబుకు వచ్చిన జర్మనుసేనలు తిరుగుముఖము పట్టినది

లండను, డిసెంబరు 12:—

"టబూర్బాకు 20 మైళ్లదూరమున గల మెడ్జెజ్ ఎల్ బాబువంకకుజర్మను సేనలు రెండువైపులనుండి వచ్చెను. కాని, మిత్రమండలిఘాటికి ఆగజాలక విశేషనష్టముతో వెనుతిరిగిపోయెను." అని మిత్రమండలిప్రకటనలో కలదు.

ఆ ప్రకటనలోని వివరములు:—

"తూర్పువైపునుండి జర్మను సేన మెడ్జెజ్ ఎల్ బాబుకు 2 వేల గజముల సమీపమునకు రాగానే మా ఫిరంగులు మా విమానములు సంరంభించి జర్మను టాంకుల నేకమును నాశనము చేసెను. ఫ్రెంచిసేన కూడ మాకు సహాయము చేసినది. జర్మనుసేన తిరుగుముఖము పట్టెను.

ఉత్తరపు వైపునుండి మెడ్జెజ్దానది పడమటి ఒడ్డు మీదుగా మెడ్జెజ్ ఎల్ బాబును సమీపించిన రెండవ జర్మను సేనను దర్శించగానే మా బలములు ఎదిరించి చాలా టాంకులను నష్టపెట్టినవి."

రాయిటరు ప్రత్యేకవిలేఖరి ఈ క్రింది వివరములను తెలియజేసెను:—

"జర్మనుసేనలు సలిపిన ఈ రెండుదాడులును మిత్రమండలి సైన్యముయొక్క దక్షిణ పార్శ్వభాగమునిరాదనే కేంద్రీకృతమైనవి. టబూర్బాలో స్థిరపడిన శత్రుసేనలే ఈపని చేసెను.

ఈ తరమునుండివచ్చిన జర్మను సేన పట్టిన మెడ్జెర్దానదీతీరమార్గము టబూర్బా-మెడ్జెజ్ ఎల్ బాబురోడు మార్గముతోపాటు సమముగా నడచుచున్నది.

తూర్పునుండి వచ్చిన జర్మను సేన ట్యూనిసునుండి మెడ్జెజ్ ఎల్ బాబుకు వచ్చు రోడుమార్గము నవలంబించెను. ఈ రోడు మార్గముమీదమానికట్టులో శత్రుసేన ఇదివరకే కనుపించుచుచేత ఇచ్చటినుండి శత్రుదాడి బయలుదేరునని ముందునుండి తలచుచునే యుంటిమి. మిత్రమండలిటాంకులు కాల్బలము విమానములు బాంబులు ఫిరంగిగుండ్లు విశేషముగా ప్రయోగించి అనేకటాంకులను ధ్వంసము చేసినతర్వాత ఈ శత్రుసేన వెనుకకుపోయెను.

మిత్రమండలి కాల్బలమునకు టాంకులకు సహాయముచేయుటకై వెంటనే ఫైటరు విమాన సమూహములు హాజరగుట ముఖ్యముగా ఎన్నదగ్గ విషయము.

మొత్తంమీద, మెడ్జెజ్ ఎల్ బాబువై రెండువైపులనుంచి శత్రువు సాగించిన దాడులును విఫలమైనవి.

మిత్రమండలిటాంకు నష్టము శత్రుటాంకు నష్టముతో పోల్చిచూచినచో చాలా స్వల్పము."

జర్మన లవుద్దేశ్యం

ట్యూనిసు ఓజర్టాల ఆక్రమణమునకు గాను మిత్రమండలి గొప్పసేనలతో చేయుచున్న సన్నాహముల నాటంకపరచు దృష్టితో జర్మనులు మెడ్జెజ్ ఎల్ బాబుపైకి వచ్చియుందురు. మిత్రమండలిసేన మూలాకారముగాకుండ నిప్పారి యుండుటవల్లనే ఇచ్చట వారి సైన్యముయొక్క దక్షిణ పార్శ్వభాగ మీవిధముగా ప్రత్యేకంగా శత్రుదాడికి గురియైనది. కాని ఈ పార్శ్వభాగ మమిత బలవంతమగుటచేత, శత్రువును అవలీలగా నెట్టివేసెను. మిత్రమండలి సేన బలముగా నున్నచోటును, దాడి జరుపుటకు గాను వరించుట జర్మను సేనానియగు

విమానాలపై శత్రుసేనలరాక

జర్మను సైనికులను సిసిలీనుండి కొనివచ్చు ఒక్కొక్క విమానములవరుసను ఒక జంకరు విమానం లాగికొనిపోవుచున్నది. లాగికొనిపోవు విమానమునకు తప్ప మిగత విమానములకు యంత్రములు లేవు. గొలుసులవలె ఒకదాని కొకటి తగిలియుండు ఈ విమానములకు గ్లైడరువిమానములని పేరు. వీటిని నాశనము చేయుటకై అమెరికన్ విమానములు నిరంతరము సంచారము సలుపుచున్నవి.

భారతదేశమునకు అమెరికా రాయబారి

విలియము ఫిలిప్సుగారి నియామకం

భారతసమస్య పరిష్కరించుటకు ప్రత్యేకప్రణాళిక తెచ్చుట లేదు

వాషింగ్టన్, డిసెంబరు 11:—

విలియము ఫిలిప్సుగారు భారతదేశములో ప్రెసిడెంటు రూజువెల్టు స్వకీయ ప్రతినిధిగా నియమింపబడిరి. అధ్యక్షుని ప్రతినిధిగా ఫిలిప్సుగారు పనిచేసినను ఆయనకు రాయబారి హోదా యుండును.

సమస్యా పరిష్కారమునకు ప్రణాళిక తెచ్చుటలేదు

విలియమ్ ఫిలిప్సుగారు ఇండియా ప్రభుత్వమువారి చెంత తన స్వకీయ ప్రతిధిగా నుండు ననియు, భారతసమస్యా పరిష్కారమునకై ఆయన ప్రత్యేకముగా నెట్టిప్రణాళిక తీసికొని వెళ్లడనియు ప్రెసిడెంటు రూజువెల్టు చెప్పెను.

ఫిలిప్సుగారు త్వరలో ఢిల్లీ నెళ్లి 1941 సం॥ లో థామస్ విన్సన్ గారిచే నేర్పరుపబడిన అమెరికను రాయబారవర్గ నాయకత్వము స్వీకరించును.

అనుభవసంపన్నుడగల రాయబారి

ఫిలిప్సుగారు భారతదేశములో రాయబారిగా నుండుటకు అర్హులైనవారిలో శ్రేష్ఠుడనియు, చాల అనుభవము, నిరుపమానమగు సామర్థ్యము, జనరంజకత్వము, ఆకర్షణశక్తికలవాడనియు వారిని బాగుగా తెలిసినవారు చెప్పిరి. ఇదివరకు ఆయన రెండుసార్లు అండర్ సెక్రటరీ ఆఫ్ స్టేటుగా పనిచేసెను. చాలా కాలము ఇటలీలో అమెరికను రాయబారిగా నుండెను.

జపానుభయము కారణమా ?

భారతదేశములో సంపూర్ణాధికారములు కలరాయబారి ఇదివరలో అమెరికాకు లేకుండెను. మిత్రమండలి దేశములన్నిటికిని యుద్ధవ్యూహరచనా విధానమునందు భారతదేశ మత్యంతప్రాముఖ్యము వహించుదేశ మగుట చేతను, భారతదేశ సరిహద్దులలో జపానువల్ల భయ మేర్పడియుండుటవల్లను ఫిలిప్సుగారు భారతదేశమునందు రాయబారిగా నియమింపబడెనని తలపవచ్చును.

లండనులో సంతసము

లండన్, డిసెంబరు 11:—

రాయిటరు రాజ్యాంగవిలేఖరి ఈ క్రింది విధముగా వ్రాయుచున్నాడు:—

ప్రెసిడెంటు రూజువెల్టు స్వకీయప్రతినిధిగా విలియమ్ఫిలిప్సుగారి నియామకము లండనులో సంతోషకారణ మయ్యెను. ప్రస్తుతసమయమున యుద్ధవ్యూహ రచనా విధానమునందు భారతదేశ మత్యంతప్రాముఖ్యము వహించుచున్నది. అమెరికను సైన్యములు ప్రస్తుతము భారతదేశములో నున్నవి. ఇదిగాక అమెరికావారు భారతదేశసమస్య విషయమై యిటీవల చాలశ్రద్ధ వహించుచున్నారు. ఈ కారణములచేత ఇండియాలో తమ వ్యవహారములు నిర్వహించి, భారతదేశ స్థితిగతులను యథార్థముగా అమెరికా ప్రభుత్వాధికారులకు తెలుపగల సమర్థులు అమెరికావారు భారతదేశము పంపగోరుట సహజమని తలపబడుచున్నది.

యుద్ధఖైదీలసంకెళ్లు విడుదల

జర్మనుప్రభుత్వ నిర్ణయం త్వరలో ప్రకటింపబడును

బర్లిను, డిసెంబరు 11:—

జర్మనుప్రభుత్వ వశమందున్న యుద్ధఖైదీలకు సంకెళ్లు తీసివేయవలెనని స్విజర్లాండు ప్రభుత్వము జర్మను ప్రభుత్వమునకు విన్నవించెను. అందుకు జర్మను ప్రభుత్వ మిబ్బు జవాబుఇచ్చెను.

స్విజర్లాండు ప్రభుత్వము పంపిన విన్నపమును జర్మను ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలించినది. జర్మను ప్రభుత్వముయొక్క నిర్ణయము త్వరలోనే వెల్లడింపబడును.

మహాత్తర వ్యక్తి

గొప్ప వశీకరణ శక్తిగల మహానుభావుడు

గాంధిమహాత్మునిపై ఒక అమెరికా పత్రికాప్రతినిధి ప్రశంస

లండను (మెయిలుఆఫీసు), డిసెంబరు 11:—

రిఫ్లు బస్వీనుగారు అమెరికా విలేఖరి. క్రిప్సు రాయబారాల సమయమున బస్వీనుగారు భారతదేశమునం దుండిరి. ఇత డిటీవల ఢిల్లీలో గాంధిమహాత్ముని తో మాటలాడెను. ఇతడు తన అభిప్రాయములను లండను సండేపిక్టోరియలు పత్రికపత్రాలెను.

అయిదుగురిలో ఒకరు

"ప్రపంచములో అత్యధికమైన పలుకుబడి గలవా రైదుగురు మాత్రమే కలరు. వారిలో గాంధిమహాత్ము డొకరు. కడుపునిండ తిండిలేనివాడును అత్యల్పముగా విద్యనభ్యసించినవారునను పెక్కులక్షలమంది భారతీయులు గాంధిమహాత్ముడు గొప్ప ప్రవక్తయని నమ్మకపూర్వకముగా నమ్ముచున్నారు. ఈ యుద్ధ సమయములో నేను పెక్కువేలమైళ్ల దూరము సంచారము చేసితిని. నే నితవరకు చూచినవారిలో గాంధిమహాత్మున కున్నంత వశీకరణశక్తి కలవారు మరెవ్వరును నాకు కనబడలేదు.

మహాత్మునితో సంభాషణ

నేను గాంధిమహాత్మునితో సంభాషించితిని. మా సంభాషణ అనేక కారణములవలన చాలా ఆశ్చర్యకరముగానే యుండెను. అసహాయోద్యమము అహింస అనేవాటి నిజమైన అర్థమును స్పష్టముగా తెలుపవలెనని గాంధిమహాత్ముని ప్రశ్నించిన విలేఖరులు చాలా కొద్దిమందియే యుందురు. వారిలో నే నొకడను.

యుద్ధము అహింసలయెడ మహాత్ముని అభిప్రాయములను విని బస్వీనుగారు ఈక్రింది విధముగ వ్రాసిరి. "భారతీయులందరును ఆయుధములనుధరించి శత్రువులతో పోరాడునట్లు దేశీయులను సిద్ధపరచునట్టిప్రభుత్వ వర్గములో గాంధిమహాత్ము డెన్నటికిని పాల్గొనడని నేను నిశ్చయముగాచెప్పగలను."

యూనానుపరగణాపై దాడి

బర్మాసరిహద్దువద్ద నుంచి 6 వేల జపానుసైన్యం మరల్చబడినది

చుంకింగు, డిసెంబరు 11:—

బర్మాసరిహద్దునుంచి 5 వేలు లేక 6 వేల జపానుసైన్యం ఉత్తరంగా చైనాలోని యూనాను పరగణాలోనికి పోయినది. డిసెంబరు 6 తేదీని దండెత్తివెళ్లినది. కాని చైనాసేనలు బాగా ఎదిరించి పోరాడెను. డిసెంబరు 7 తేదీరాత్రి జపానుసేన వెనుకకు తరిమివేయబడెను. పోరాట మింకను సాగుచున్నది.

మహాత్ముని విగ్రహాన్ని చిత్రపటాన్నిమరుగుపరచడం

అడ్వైజరు రాక సందర్భంలో పాలకొల్లు స్పెషలు ఆఫీసరు విచిత్ర చర్య

(స్వకీయ విలేఖరి)

పాలకొల్లు, డిశంబరు 9:—

మద్రాసుప్రభుత్వపు అడ్వైజరు శ్రీ టి. జి. రూథర్ ఫర్డుగారు యీ ప్రాంతపు సంచార సందర్భంలో యిక్కడకు విచ్చేయుదురని మొన్నటినుంచి పట్టణమంతయు పరిపుష్టి పరిపించడంలోను, మెయిన్ రోడ్డు కిరుప్రక్కల గల యిండ్లగోడలకు యజమానులచే సున్నం చేయించుటకు తగు ఏర్పాట్లు చేయించడంలోను, పురములోని ముఖ్యమైన రోడ్లను, ముఖ్యముగా మున్సిపల్ ఆఫీసును అలంకరింప చేయడంలోను స్థానిక మున్సిపల్ స్పెషల్ ఆఫీసరుగారు అత్యంత శ్రద్ధబూనిరి.

గాంధివిగ్రహాన్ని మరుగుపరచడం

మున్సిపల్ ఆఫీసుయెదుట చాలకాలము నుంచి కాంగ్రెసు సంస్థలు పరిపాలన కాలములో శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారి చేత స్థాపనచేయబడిన మహాత్మా గాంధిగారి సిమెంటు బస్టు యుండెను. లోగడ డా॥ పట్టాభి సీతారామయ్యగారి చేత మున్సిపల్ ఆఫీసు కౌన్సిల్ హాలులో మహాత్ముని తైలచిత్రము క్రితం సంవత్సరంలో మద్రాసుప్రభుత్వపు మాజీమంత్రి శ్రీ బి. గోపాలరెడ్డిగారు జరిపించిన మున్సిపల్ మాజీచైర్మన్ శ్రీ అడ్డేపల్లి సత్యనారాయణమూర్తిగారి తైలచిత్రము యున్నవి. అడ్వైజరుగారు మున్సిపల్ ఆఫీసుకు వచ్చేముందర వీటిని వారి కంటబడకుండ చేయు తలంపుతో మూటిని వాటి వాటి స్థానములనుంచి తొలగించి మహాత్ముని బస్టు తాత్కాలికంగా తీసివుంచినను ప్రజలలో చాల అసంతృప్తి కలిగినట్లు వూహలు కలుపుకుచున్నవి.

స్థానములో మనమిత్రమండలి విజయసూచన సూర్తను V అను అక్షరమును మహాత్ముని బస్టు వుంచిన అక్సిసుకు తగిలించుట, హాలులోని మహాత్ముని తైలచిత్రమును, చైర్మన్ గారి తైలచిత్రముల స్థానములలో ఇండియా చక్రవర్తి, రాణి గార్ల పటములను తాత్కాలికంగా వుంచుతూ మొదలగు ఏర్పాట్లతో ఆవరణఅంతయు స్పెషలు ఆఫీసరుగారు అలంకరింపజేసిరి.

మునిసిపలు ఆఫీసుకు రాజ

12 గంటలసరికి అడ్వైజరుగారును, జిల్లాకలెక్టరుగారును కారులో రాగా, గేటు వద్ద స్పెషల్ ఆఫీసరుగారు ఎదురేగి ఆహ్వానించిరి. ఆఫీసుకు తీసుకు వచ్చిరి. ఆఫీసులో మున్సిపల్ సిబ్బంది తప్ప అన్యులెవరును లేరు. కాని మునిసిపాలిటీ కాకపూర్వము యూనియన్ గా నున్నప్పుడు ప్రెసిడెంటుచేసిన శ్రీ కుచ్చర్ల నాగభూషణం నాయుడుగారు వుండిరి. వీరిని స్పెషల్ ఆఫీసరుగారు అడ్వైజరుగారికి ఎరుకపరచగా నాయుడుగారు పుష్పమాలాలంకృతులుగ జేసిరి. పిమ్మట అడ్వైజరుగారు ఒక పావుగంటసేపు మున్సిపాలిటీ తాలూకు ఆదాయవ్యయ సంబంధమైన రికార్డును పరిశీలించి వెళ్లిపోయిరి. చాల కాలమునుంచి కౌన్సిల్ తీర్మానప్రకారం మున్సిపల్ ఆఫీసులో వుంచబడిన తైలచిత్రములను, మహాత్ముని బస్టును తాత్కాలికంగా తీసివుంచినను ప్రజలలో చాల అసంతృప్తి కలిగినట్లు వూహలు కలుపుకుచున్నవి.

ఆదర్శ విశ్వ విద్యాలయం

ఆంధ్రవిశ్వవిద్యాలయం జయపూరు మహారాజు ఆశయం

గుంటూరులో పట్టప్రధాన సభ

(ప్రత్యేకవిలేఖరి)

గుంటూరు, డిసెంబరు 12:—

ఆంధ్ర విశ్వవిద్యాలయం పట్టప్రదాన సభ సందర్భమున ఇచ్చటికి వచ్చిన ప్రొఫెసర్లు శ్రీ జయపురం మహారాజుగారికి గుంటూరు మునిసిపలు సంఘమువారు నిన్నటి దినము స్థానిక పురమందిరమున సన్మాన పత్రం సమర్పించిరి.

సన్మానపత్రం

మునిసిపలుసంఘం అధ్యక్షులు రావు బహదూరు జాలయ్యగారు సన్మానపత్రం చదివిరి. మహారాజుగారు ఆంధ్ర వాఙ్మయమునకు ఆంధ్ర విశ్వవిద్యాలయమునకు గావించిన సేవలు కొనియాడుచు విశ్వవిద్యాలయమునాగు ఒసగిన కళాప్రపూర్ణ బిరుదమునకు వారు అన్నివిధముల అర్హులైనవారని సన్మాన పత్రంలో తెలుపబడెను.

మహారాజుగారి ప్రత్యుత్తరం

మహారాజుగారు సన్మానానికి ప్రత్యుత్తరమిచ్చుచు ఆంధ్ర విశ్వవిద్యాలయము ఆదర్శ ప్రాయమగు విశ్వవిద్యాలయంగా ఏర్పడవలెననియు, ఇందులకుగాను ఇంజనియరింగు లా కళాశాలను ఏర్పరుపవలెననియు చెప్పిరి. ఈ విధముగ విశ్వవిద్యాలయం అభివృద్ధి గావింపవలెనని ధనమువలసినదనియు, ప్రతి ఆంధ్రుడును విశ్వవిద్యాలయానికి ధనసహాయం చేయవలెననియు విజ్ఞప్తి గావించిరి. సైన్సు శాస్త్రులకు డాక్టరు రెడ్డిగారు విశ్వవిద్యాలయాభివృద్ధికై గావించుచున్న కృషిని ప్రశంసించిరి.

అరెస్టులు

పోలీసువారు నిన్నటి దినము భక్తంకరావారి, గలీబుసాహేబు, పుల్లయ్య, టి. రామయ్య, డాక్టరు చలపతి, వద్ది వెంకటరంగయ్యగార్లను అరెస్టుచేసిరి. ప్రజలు, విద్యార్థులు పట్టప్రదాన సభను బహిష్కరింపవలెనని ఉద్బోధించు కరపత్రాలు నగరములో పంచిపెట్టబడెను. పోలీసు బందోబస్తు అధికంగ వున్నది.

గవర్నరుగారి రాక

మదరాసు గవర్నరుగారు ప్రత్యేకపు సెలూనులో నేటి దినము ఉదయము మచిలీపట్టణమునుండి ఇచ్చటికి వచ్చిరి.

తిరువాన్కూరువారి గుంటూరు ప్రయాణం

మద్రాసు, డిసెంబరు 12:—

తిరువాన్కూరు మహారాజు మహారాణి సేతు పార్వతిబాయిగార్లు గుంటూరు ప్రయాణం అనారోగ్యములవల్ల ఆగిపోయినదని ప్రకటింపబడినది.



టెండరు నోటీసులు

ఏనిమిది పాలంపూరి శంఖములు కొనుటకు ది 1943 సం॥ జనవరి 4-వ తేదీ సాయంత్రం గం. 3 లలో గా డైరెక్టర్ ఆఫ్ ఇన్‌డస్ట్రీస్ అండ్ కామర్సు, ట్రిప్లికేను, పోస్టు, మద్రాసునకు, చేరులాగున సీలుటెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు ఒకటి లేక యెక్కువ శంఖములు కొనుటకు పంపుకోవచ్చును.

ఇతర వివరములకు ది 1942 డిశెంబరు 1-వ తేదీ ఫోర్టుసెంటు జార్జిగెజిటు పార్టు 2 లో 1627-వ పేజీని చూడుడు. లేదా అసిస్టెంటు డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్, పెరల్ అండ్ చాంక్, తూత్తుకూడికి వ్రాసుకొనుడు. శంఖములు వారివద్ద పరీక్షించుకోవచ్చును.

మద్రాసు, 8-12-42 } పి. మాధవమీనన్, డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్సు

నోటీసులు

మెదకు సూబా సెషన్ కోర్టు

గోపామహాలీకుంట (హైద్రాబాద్ సైజాం)

నెం. 26/4-1351 ఫ.

వాది అప్పీలెంటు:-చవుపవరపు మల్లయ్య (నందిగామ తాలూకాలో చేరిన జగ్గయ్యపేటవాస్తవ్యుడు)

3 వ ప్రతివాది రెస్పాండెంటు:—కేతా పోమయ్య, కేతా వెంకటప్పయ్య కుమార్డు నందిగామతాలూకాలో చేరిన అన్నవరం కాపురస్తుడు)

పై 3 వ నెంబరు ప్రతివాదికి ఎన్నో పర్యాయములు సమనులుచేసినను సర్వు కాకపోవుటచేత కోర్టువారి ఆజ్ఞప్రకారము 30 బహుమ్ 1352 ఫసికి సరియగు 3 జనవరి 1943 తేదికి వాయిదా వేయబడి ఈప్రకటన మూలముగా తెలియపరచబడుచున్నది. పై తేదిన ఉదయం 10 గంటలకు హైకోర్టులో హాజరై హైమూడవ రెస్పాండెంటు తన ఆక్షేపణలను తెలుపుకొనవలెను లేనియెడల ఎక్సుపార్టీ విచారణజరిగి తీర్పుచెప్పబడును.

కోర్టు సిరిస్తేదారు.

మద్రాసు స్మాల్ కాజ్ కోర్టు

దావా నెం. 4201 of 1942.

వాది:—వి. గోపాలస్వామినాయకర్.

vs.

ప్రతివాదులు:-రంగదాసు, ఇంగా ముస్లరు. తోటాదాసు కొడుకులను ఈ దావాలో ప్రతివాదులునగు రంగదాసు, వెంగలదాసు, రామానుజులుదాసు, అచాదాసు (పశువుల వ్యాపారస్థులు, పశువులుండీ, తిరువత్తియూర్) గార్లకు:

లోగడ ఒక ఇంగ్లీషు తెల్లఆవుదూడను మీరు ఒప్పగించుకొనునపుడు వ్రాసిన ఖరారునామా మరతులకు తప్పి ఆదూడను వాదికి మద్రాసులో అప్పగించనందుకు దూడ (ఇప్పుడు పెరిగి ఆవు అయినది) దూడతో అయిన ఖరీదు రు 300 లు రాబట్టుకొనుటకు ప్రతివాదులగు మీ మీద తేదిన పైదావా 3-వ జడ్జిగారిసమక్షమున విచారణకు ది 17-12-1942 కు వాయిదా వేయబడియున్నది. ఆ తేదీనాడు మీరు హాజరు కాకున్నచో మీ పరోక్షముననే దావా విచారించబడి పరిష్కరింపబడును.

(సం) వి. రామస్వామిఅయ్యంగార్, వాది తరపు అడ్వకేటు.

(U.S.A.) DEANE'S
(5 Yds. SPOOLS)
ADHESIVE PLASTERS
Nett rates for Assorted orders.
Order out with 25% advance.
1" Rs. 19/-, 1½" Rs. 22/-,
2" Rs. 24/- Doz.
PATTINSON'S
Magnesium Carbonate
(Light)
56 lbs. bags Rs. 75/- per Cwt.
(B. P. Rs. 100/-)
THE SCIENTIFIC CHEMISTS,
105, Princess St., Bombay 2.
P. O. Box No. 2109.

విలాసవటి
(నిగ్రహశక్తిని)
వృద్ధాప్యమువలనగాని, దురలవాట్లవల్లగాని, అమితశ్రమవల్లగాని, నిగ్రహశక్తి తగ్గిపోయినవారికి యీమాత్రలు వర ప్రసాదము వంటిది.
ఈ మాత్రలు వాడుటవలన, నిగ్రహశక్తిని బడసి, సంసార సౌఖ్యములను త్రాగ్రత్తగా అనుభవింపగలరు.
అధైర్యపడక, తిరిగి యౌవన వంతులగుదు.
20 మాత్రల డబ్బీ రూ. 1-8-0.
ఆతంకనిగ్రహ ఫార్మసీ
26, బ్రాడ్వే, మద్రాసు.
ఏజెంట్లు:—శ్రీనివాస మెడికల్ స్టోర్సు, పాతబస్టాండు, బెజవాడ.

గంటలపంచాంగం

చిత్రభాను సం॥ మార్గశిర శు॥ షష్ఠి 1942 సం॥ డిసంబరు 13 ఆదివారం

ఆ॥ మ॥ సా॥ 6.43 ధ॥ ప॥ 1-37 వర్జ్యం రా॥ 8-29 మొ॥ 10-1 కు.

శు॥ సప్తమి డిసంబరు 14 సోమవారం

సో॥ స॥ సా॥ 5-2 శత॥ ప॥ 12-32 వర్జ్యం సా॥ 6 41 మొ॥ 8-14 కు.

ఆంధ్రపత్రిక
1942-వ సం॥ డిసంబరు 12 తేది
శనివారము

కనువిప్పు

రాజకీయంగానే కాదు, ఆర్థికంగానూ, ఆహారవస్తూత్పత్తి విషయంలోనూ భారతదేశం ఇప్పుడు అగ్నిపరీక్షకు లోనవుతూ వుంది. యుద్ధంవల్ల ఏ కొద్దిమంది వ్యాపారస్థులో లాభాలు గణిస్తూవుండవచ్చు. నిత్యజీవితానికి అవసరమైన వివిధవస్తువులకు ధరలపరిమితంగా పెరిగిపోవటం వల్లనూ, ధరల హెచ్చింపుతో బాటు ప్రజల జీవితపరిమాణం వృద్ధిచెందకపోవటంవల్లనూ జనసామాన్యం యొక్క దైనందిన జీవితం బహుదుర్భరమైపోయింది. కొన్ని కొన్ని తావులలో అసలు ఆహారపదార్థాలు లభించటమే దుర్లభంగా వుంది. కొద్దో గొప్పలభ్యమైనప్పటికీ సామాన్యప్రజలు విపరీతమైన వెలలకు వాటిని కొనికడుపు నింపుకోలేకుండా వున్నారు.

హిందూదేశ ప్రజలకు ప్రధాన ఆహారధాన్యమైన బియ్యానికీ, గోదుమలకే కరువేర్పడింది. ఒకరాష్ట్రం నుంచి మరొకరాష్ట్రానికి ఆహార సామగ్రుల ఎగుమతి, దిగుమతులు నిలిపివేయబడినవి. పట్నవాసాల్లోగాని పల్లెటూళ్లలోగాని పేదసాదల కష్టనిష్ఠూరాలు చెప్పతరం కాదు. దినదినగండం నూరేండ్లాయుస్సు.

ప్రజల కష్టనిష్ఠూరాలు తొలగటానికి ఆయారాష్ట్రాల్లోని అధికారులు ఏవో చిన్నచిన్న సౌకర్యాలు కొన్ని చేయటం లేదని మేమనము. ఐతే అసాధారణమైన ఇట్టి విషమావస్థనుండి ప్రజలను తప్పించటానికి దేశం మొత్తంమీద ప్రభుత్వంవారింతకంటె చేయగలిగిందేమీలేదా? ప్రజల సహకారం లేంది ప్రభుత్వమే ఈ సమస్యలన్నిటిని పరిష్కరించగలదా? ప్రస్తుత ప్రభుత్వానికి ప్రజల సహకారం అబ్బుతున్నదా? ప్రజలతోడ్పాటు లేని పక్షాన, దానిని పొందేటందుకు ప్రభుత్వం చేయవలసినదేమి? గుడ్డిశనంగా తన దారిని తాను పోవఁగలిగిందేనా?

బొంబయిలో నిన్న మహారాష్ట్ర వాణిజ్యమండలిలో వుపన్యసిస్తూ భారతప్రభుత్వపు వాణిజ్య సభ్యులు శ్రీ నళినీరంజన సర్కారు చెప్పినదానికంటె పై ప్రశ్నలకు చక్కటి సమాధానం మరొకటుండదు. ఆహారపదార్థాల విషయమై మాట్లాడుతూ శ్రీ సర్కారుగారిట్లా అన్నారు: "ఈ విషయంలో రవాణాచిక్కు ఒక్కటే కాదు: ప్రస్తుత ప్రభుత్వని ర్మాణంలోనే స్వతసిద్ధమైన కొన్నిలోపాలున్నవి. దేశం మొత్తంమీద ధరల కంట్రోలు, సరఫరా కంట్రోలు అమలు జరుపబడిన దేశాలు అన్నీ—కంట్రోలు పద్ధతులు పూర్తిగా సఫలమైనా, కాకపోయినా—స్వపరిపాలనను అనుభవిస్తూవున్నవి. ప్రజానురాగం వుండటంచేత ఈ దేశాల్లో ప్రభుత్వం ఏ నిర్ణయం చేసినా ఆనిర్ణయంచెల్లుబడి అవుతుంది. మాకు అలాంటి మద్దతు లేదు. అదే మాకున్నలోటు." ఇంతకంటె నిస్సంకోచంగా, ఇంతకంటె విస్పష్టంగా వాస్తవస్థితిని మరెవ్వరూ విప్పిచెప్పలేరు. అందులో భారతప్రభుత్వ నిర్వహణానికి ప్రధానబాధ్యులలో ఒకరై వుండి తమస్థితిని ఇంత నిష్కపటంగా నిర్వచించి చెప్పినందుకు శ్రీ సర్కారుగారి సాహసాన్ని, సత్యప్రియత్వాన్ని కొనియాడుతున్నాము.

వాణిజ్యసభ్యులు కేవలం తమ చిక్కులుమాత్రం చెప్పి వూరుకోలేదు. ఈ సమస్యలను పరిష్కరించటానికి జాతీయప్రభుత్వ సంస్థాపన మొక్కటే మార్గమనిన్నీ, అలాంటి ప్రభుత్వం ఏర్పడనంతవరకూ ప్రభుత్వం పూర్తిగా సహాయం చెయ్యలేదనిన్నీ శ్రీసర్కారుగారన్నారు. తమ కవకాశ మున్నంతలో శక్తివంచన లేక దేశంయొక్క వాణిజ్య, పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడటానికి సంసిద్ధుడనే అని శ్రీ సర్కారుగారు చెప్పినమాటలను మేము సంశయించటంలేదు. కాని, ప్రభుత్వ విధానం మారనప్పుడు వ్యక్తిగతంగా శ్రీ సర్కారుగారెంత సమర్థులైతేనేం? ఎంతటి సదుద్దేశపూరితులైతేనేం?

భారతవాణిజ్య సభ్యుడి నోట వెలువడిన ఈ మాటలు ఎంతైనా విలువకట్టదగినవి. ఇదివరలోనూనుంచీ, ఊస్మానులూ మాటాడిన ధోరణి వేరు. ఇప్పుడుసర్కారుగారి వుపన్యాసంలో ప్రకటించిన వైఖరి వేరు.

రెంటికీ హస్తిమశకాంతరం. హెచ్చులాభాల నాశించి, తమ సరకులను విడుదల చేయకుండా బిగించుకొని కూర్చోవద్దనీ, తమ స్వార్థంతో బాటు ప్రజల క్షేమాన్ని కూడా పాటించవలసిందనీ శ్రీ సర్కారుగారు పెద్ద వ్యాపారస్థులకు చేసిన విజ్ఞప్తిని మేము కూడా బలపరుస్తున్నాము. ఐతే, వ్యాపారస్థులకు చేసిన విజ్ఞప్తికంటె శ్రీ సర్కారుగారి ప్రసంగం బ్రిటిషుప్రభుత్వానికి గొప్ప హెచ్చరికగా మేము భావిస్తున్నాము. ప్రభుత్వం ఇంతటనైన కండ్లు తెరిచి చూస్తుందా?

లిబియా

పెద్దయుద్ధం త్వరలో జరుగవచ్చును

మిత్రవిమాన సంచలనంవల్ల శత్రువుల కలవరం

లండను, డిసెంబరు 11:—

రూటరు సేకవిలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

లిబియాలో ఒక పెద్దయుద్ధము త్వరలోనే జరుగనున్నది. బ్రిటిషుసేనల కవ్వింపటాలు శత్రుసేనలమీద కాముల మీదకు వేగముగా చుట్టకైపోతుండుటవల్ల శత్రుసేనలకు చాలా బెదరుగా ఉన్నది. శత్రుసేనలు చాలా కలవరపడుచున్నవి. శత్రుసేనలబలం సమృద్ధిగా లేకపోవుటవల్ల అధికంగా త్రోత్తసేనలు రావలసియున్నవి. కొత్తసేనలరాకకొరకై శత్రువులు యెదురుచూస్తున్నారు. బ్రిటిషు విమానాలు శత్రుస్థావరములపై దాడిసాగించుచుండుటవల్ల శత్రువులకు మరింత జంకు ఎక్కువగుచున్నది.

నేల గనులనాటడం

శత్రువులు మెర్సా బెర్గా ప్రాంతమునందు భూమిలో మందు గనులను అతివేగంగా మాటు పెట్టుచున్నారు. అచటి కొండలవద్ద శత్రువులు ఫిరంగులను అనేకం స్థిరంగా బిగించుచున్నారు. బ్రిటిషు టాంకు దళములు ఇటీవల కొంచెం ముందుకు దండెత్తి వెళ్లి శత్రువుల చర్యలను గూచివచ్చెను.

సంఘంలోని అసమస్థితి

యుద్ధఫలితంగ మారిపోవును

గుంటూరులో ఆంధ్ర విశ్వవిద్యాలయ స్నాతకులకు తిరువాన్కూరు మహారాణి ఉద్బోధ

ఆంధ్రభాష, ఆంధ్రుల ప్రావీణ్య ప్రశంస

గుంటూరు, డిసెంబరు 12:—

నేటినిన గుంటూరులో జరిగిన ఆంధ్ర విశ్వవిద్యాలయ పట్టప్రదాన మహోత్సవములో స్నాతకులకు హితమొసగుచు తిరువాన్కూరు మహారాణి పేరు పార్వతీబాయిగా రొసగిన ఉపన్యాసం సంగ్రహంగ ఈ దిగువ ప్రకటింపబడినది. కారణాంతరములచే మహారాణిగారు గుంటూరుకు వెళ్లకందున వైసుఛాన్సలరు డా॥ రెడ్డిగారు ఈ ఉపన్యాసం చదివిరి.

"భారతదేశవిజ్ఞానము సర్వతోముఖమైనది. అది అభివృద్ధిరహితమైనది కాదు. నిర్జీవమైనది కాదు. ఒక్క చారిత్రకకాలమును గురించిమాత్రమే ఆలోచించినను ఆకాలములో ప్రపంచములో భారతదేశము అధికమైన గౌరవమును బడయగలిగి యుండెను. మౌర్య, నంద, చోళ, పాండ్య, చేరవంశముల రాజులును తుంగభద్రా విజయనగర సామ్రాజ్యస్థాపకులును మరిపెక్కు ఆంధ్ర క్షత్రియవంశముల వారును ప్రపంచచరిత్రలో భారతదేశమునకు అధికమైన గణ్యత కలుగునట్లు మనదేశమును పరిపాలించిరి. వారు చాల ఘనకార్యముల నొనరించిరి. శాంతిసమయములందును యుద్ధసమయములందును మనదేశీయులు చాల ప్రఖ్యాతికరముగ పనిచేసిరి.

మనప్రాచీనుల ప్రత్యేకాధిక్యత

ధర్మసంరక్షణము, నిరాడంబరజీవనము ప్రాచీనకాలమున మన దేశీయులకు ప్రధానాశయములుగా నుండెను. ఇదియె మన ప్రాచీనుల ప్రత్యేకాధిక్యత యని నిస్సంశయముగా చెప్పవచ్చును.

నవనాగరికతా ప్రాబల్యము

ఇటీవల కొన్నిసంవత్సరములనుండి ఐరోపాఖండమునందలి నాగరికతలోయిటీవల కలిగిన మార్పులతో మనదేశీయులకు సంబంధ మేర్పడుటవలన మనదేశములో సమస్థితికి భంగముకలిగినది. మనదేశములో శ్వేతకంఠపట్టుక అవబడునదొకటి యేర్పడినది. ఆంగ్లభాష నభ్యసించి పరీక్షల నిచ్చినవారందరు నిటులపిలువబడుచుండిరి. ఈ తెగవారు సాంఘికములలో అసత్యములైన ఆధిక్యతలను కలుగజేసిరి. ఈ తెగవారతిస్వల్పముగ మాత్రమే సంఘమున కుపయోగపడుచుండిరిగాని సంఘములో వీరి కగ్రస్థానము యేర్పడినది. ప్రభుత్వ కార్యాలయములలో వుద్యోగులుగాను న్యాయవాదులు డాక్టరులు మొదలైన వృత్తులనవలంబించినవారుగాను వున్నవారికి ప్రజలు ప్రత్యేకగౌరవమును చూపుచున్నారు. విఖ్యాతులైన సంగీతవిద్వాంసులు, చిత్రకారులు, శిల్పులు, మొదలగువారిని ప్రజలధికముగా గౌరవించుటలేదు.

ఈదృక్పథము మారిపోవును

ఇప్పుడు జరుగుచున్నప్రపంచయుద్ధమువలన యిట్టిదృక్పథము పూర్తిగా మారిపోవుట నిశ్చయము. ఇప్పుడుప్రపంచమునందంతటను అయోమయస్థితి యేర్పడినది. క్షణక్షణమును మిక్కిలి ప్రమాదకరములయిన మార్పులు జరుగుచున్నవి. అందువలన ప్రజలు చిత్తశాంతిని గోల్పోవుచున్నారు గాన సంఘములో కళాకోవిదులకు గల ప్రాముఖ్యతను వారు సరిగా గుర్తింపగలిగియుండలేదు గాని శాస్త్రపరిశోధకులు, పనులలో ప్రవీణులు, ప్రకృతిశాస్త్రజ్ఞులు మొదలగు వారికిపుడు సంఘములో గౌరవము అనతికాలములోనే చాల అధికమయినది. ఇది యింకను చాల అధికము కాగలదు. కొత్తకొత్త పరికరముల పరిశోధనలును నిర్మాణమును చాల అధికమగుటవలన ప్రకృతి సంపదలు మన కధికముగా వశమగుచున్నవి. అందువలన దేశమును ధనవంతముగా చేయుటకు తగినవాటినిని ర్మించుటలో ప్రజలకు సామర్థ్యము చాల అధికమగుచున్నది.

ఫలితమేమి?

కాని వీటివలన ప్రజలకు శాంతిసౌఖ్యము అధికమైనవా? మనకు అభివృద్ధి అధికమగుచున్నదా లేక తగ్గిపోవుచున్నదా? మన నాగరకత హెచ్చుచున్నదా లేక తగ్గుచున్నదా? "యాంత్రిక సాధనములు ప్రజల సమాజశక్తులను నాశనము చేయును" అని ఆల్డసు హక్సిలే వీటిని నిగ్రహించుచు నుడివెను. ఇవి తాత్కాలికముగా మనకు పంతపము కలిగించుచున్నవి. మన పనివలెనే మన విశ్రాంతి కూడ యాంత్రికమేయైనది. ఇట్టి ప్రశ్నలు చాలకలవు. వీటి నుండి మనము తప్పించుకొన వీలులేదు.

శిల్పవిద్యలో ఆంధ్రులప్రావీణ్యత

తక్షణ విద్య అనబడు శిల్పవిద్యలో అనగా విగ్రహములను చెక్కుట మొదలైన పనులలో ఆంధ్రులు మొదటినుండియు అధికముగా ప్రావీణ్యతను కలిగియుండిరి. అజంతాలో చెక్కబడిన చిత్రపటములో ఆంధ్రుల ప్రాశస్త్యమత్యధికముగా కనబడుచున్నది. వాటినన్నిటిని ఆంధ్రులే చెక్కియుండిరేమో అనికూడ తోచుచున్నది సంగీతమునందు ఆంధ్రుల కత్యధికమగు నాసక్తికలదు. అనేక విజ్ఞానముల సమ్మేళనము ఆంధ్రవిజ్ఞానమున గోచరించుచున్నది.

విశ్వవిద్యాలయ ప్రశంస

ఈ విశ్వవిద్యాలయమునకు అనేక విషయములు శోధింపబడుచున్నవి. ఆంధ్రదేశమునందలి ధనికులందరును, స్థానికసంఘములవారును, మదరాసు దొరతనమువారును, జమీందారులు మహారాజుగారివంటి ఉదారులును పోషకులను ఉదారభావముతో దీనికత్యధికముగా ధనసహాయము చేయుచున్నారు. అందువలన సాంకేతిక పరిశోధనలు, వైద్యసమస్యలు, ఆరోగ్యసమస్యలు, సంగీతము, సారస్వతము మొదలగువాటిలో యీ విశ్వవిద్యాలయమువారు ప్రశంసనీయముగా పనిచేయుచున్నారు. సాంకేతికవిద్యకును ఉదారవిద్యకును పోటీ కలుగకుండ సంతృప్తికరమగుపద్ధతిప్రకారము విద్యావిధానమును మార్చవలెననికూడ వీరు ప్రయత్నించుచున్నారు.

ఆంధ్రభాష సొంపైనభాష

ఆంధ్రభాష విషయములకు చాల సొంపుగా సంగీతము పలికియుండును. భావములను సరిగా వెల్లడించుట కది మిక్కిలి అనుకూలముగా నున్నది. అందువలననే ఆంధ్రులకు తమ భాషయందత్యధికమైన అభిమానము కలిగినది. ప్రపంచమునందేర్పడుచున్న భావములను సారస్వతములను ఆంధ్రులు అధికోత్సాహముతో తమ భాషలోని కనువదించి విజ్ఞానమును అభివృద్ధినొందించుచున్నారు. ఇది వీరికి మిక్కిలి ప్రియమైన కార్యముగా నున్నది.

భవిష్యత్తు

అనేకకారణములవలన ప్రపంచమిపుడు చాల సంకుచితమైనది. ఇతరదేశములతో సంబంధములేకుండ నిటుపైని యేదేశమును కూడ స్వతంత్రముగా నుండజాలదు. అందువలన అన్నిదేశములలోను ప్రజలలో అధికమైన సహనశక్తియును ఉదారమైన దృక్పథము న్యాయమునందు పట్టుదలయును యేకీభావమునందు నిరతియును చాల అధికము కావలెను. భిన్నత్వములో యేకత్వ మేర్పడవలెను. మానసిక శిక్షణకు భాషలలోను జాతులలోను మతములలోను గల భిన్నత్వముకూడ సహాయకము కాగలదు. ఆశయములలోను ప్రయత్నములలోను యేకీభావము ముఖ్యముగా కలుగవలెను. గతకాలమునకును, రాగల కాలమునకును సంబంధమును కలిగించు సేతువుకిది ముఖ్యతమైన మూలాధారము కాగలదు. ఇపుడు కలుగుచున్న గందరగోళము లనెడు సుడిగుండములతోను, వరదలతోనుకూడిన ప్రవాహమును యీ వంతెనతోయుతో మనము సులభముగ దాటగలుగుదుము. ఇదియే మన అభిలషితము. విద్యావిధానము యువజనులలో ప్రశాంతమగు వివేకమును, మధురమును, సత్యమునైన విజ్ఞానమును కలుగజేయవలెను. ఇందుకు సౌహార్దముతో కూడిన విద్యావిధానమవసరము. దీని వలననే మనవాంఛిత మాడేరగలదు.

స్టాలిన్గ్రాడు దక్షిణమున యుద్ధతీవ్రత

స్మాలెన్స్కు రంగంలో రషియను టాంకుల విజయం

మంచుగడ్డలతో నిండిన నదుల దాటుటకు రషియనుల ఉపాయములు

మాస్కో, డిసెంబరు 11:—

స్టాలిన్గ్రాడు రంగంలో డాన్‌వంపు దక్షిణపుకొనవద్ద కాటల్నికోవో వద్ద రషియనులు మందుకు త్రోసుకొనిరాకుండ నివారించునిమిత్తం శత్రువు ఎక్కువ తీవ్రముగా తిరుగుదాడులు సాగించుచున్నాడు.

స్టాలిన్గ్రాడు రంగం

మాస్కో, డిసెంబరు 11:—

డాన్‌వంపుకును, వాల్గాకును మధ్య చిక్కిపోయిన జర్మనుసేనలు కాటల్నికోవో వద్ద రషియను సైనికవలయమును భేదింపజేయుచున్నవని తలచుటకు వీలులేదు. ఆ ప్రయత్నమును యిదివరకే మానుకొన్నవి. కాటల్నికోవో ప్రదేశములోనికి రషియనులు జొరబడకుండ వీలైనంతవరకు అడ్డుపెట్టుట మాత్రమే వాటి సంకల్పము.

60 శత్రుసైనికవిమానముల నాశనం

డిసెంబరు 10 తేది శత్రుసైనికులను సప్లయిలను మోసికొనివచ్చు 60 విమానములు నేల గూలినవి. శత్రుసేనగల లారీలు 200 భగ్నమయ్యెను. 2 రైళ్లు 2 మందుగుండ్లనిలువలు పెట్రోలు నిలువ నాశనమయ్యెను. రషియను విమాన బలోద్ధతి కివి తగిన నిదర్శనములు.

డాన్‌వంపు మధ్యభాగమునుండి స్టాలిన్గ్రాడువంకకు తమ స్థావరములనుండి దూసుకొనివచ్చు రషియనులను అడ్డుపెట్టజాలక విఫలులైన శత్రుసైనికులను రషియనుల స్టార్మ్మావిక్ డైవుబాంబరులు బాంబులును మరఫిరంగిగుండ్లను ప్రయోగించి నాలుగు మూలలకు చెదరగొట్టెను.

శత్రుప్రతిఘటనము

డాన్‌వంపు దక్షిణపుకొనవద్దకు క్రొత్త సేనలను హిట్లరు పంపినట్లు రాయిటరు ప్రత్యేకవిలేఖరి తెలుపుచున్నాడు. ఇచ్చట ఒక తిరుగుదాడిని మరలించునపుడు రషియనులు ఒకపూర్తిపటాలమును నాశనముచేసిరి. శత్రుప్రతిఘటనము ఎంతఎక్కువగానున్నను వారు కొంతదూరము ముందుకు పోగలిగిరి.

స్టాలిన్గ్రాడునగరములో

డాన్‌వాల్గాల మధ్యయుద్ధము ఈపాకలోనుండగా, స్టాలిన్గ్రాడు నగరములో ఉత్తరభాగమున ఫ్యాక్టరీల ప్రదేశమున శత్రురక్షణస్థానములు కొన్ని ధ్వంసమైనవి.

నగర దక్షిణపరిహద్దువద్ద ఒకకందకములపరుస ధ్వంసమైనపుడు వాటిలోనున్న శత్రుసైనికులు చాలామంది మరణించిరి.

స్మాలెన్స్కు రంగం

రెజెవుకు పడమర స్మాలెన్స్కు రంగంలో రషియను టాంకులు జర్మనుసేనలలో సందుచేసికొని ముందుకు పోగలిగినవి. 150 రక్షణ స్థానములను రక్షించుకొను వృథాప్రయత్నములో నూర్లకొలది జర్మనులసుపులుబానిరి. ఒక చోట మాత్రము జర్మనులు ప్రాణనష్టమును లెక్కించకుండ పోరికొలదిమారము త్రోసికొనివచ్చిరి. కాని ఆతర్వాత రషియనుసేనలు వారి పురోగమనమును ఆపివేసెను.

వెలికిల్యూకివద్ద

వెలికిల్యూకి ప్రదేశంలో ఒక ముఖ్యమైన చోట రషియను గమనమును నిలుపుటకు శత్రువు మిండిప్రయత్నము చేయుచున్నాడు.

రెజెవుకు పడమర తాను కోల్పోయిన స్థానములను రాబట్టుకొనుటకుగాను శత్రువు గావించు తిరుగుదాడులు నానాటికి తీవ్రతరమగుచున్నవని రాయిటరు ప్రత్యేక విలేఖరి పంపిన వృత్తాంతములో కలదు.

11 జర్మను బాంబరు విమానములు ఇచ్చట కూల్చబడినవి.

నదులను దాటుట కుపాయములు

ఈరంగంలో నదులు చలికి గడ్డకట్టుటవల్ల మంచుగడ్డతో నిండియున్నవి. గడ్డకట్టిన మంచు దట్టముగా లేకపోవుటవల్ల ఆ నదులను రషియనులు దాటుటకులభముకాదు. తాము నదులనుదాటి తమటాంకులను ఆయుధసామగ్రిని దాటింపగలిగినగాని జర్మనులు స్థిరపడియున్న కేంద్రస్థానములను వారు చేరుకొనజాలరు ఎంతత్వరగా ఆ పని చేయగలుగుదురో దానిపైనే విజయ మాధారపడియుండును. ఒక్కొక్కమారొక వండ్ల గజముల దూరము నదులమీద అతిత్వరగా క్రొత్తవంతెనను తేగలిగినచో జయము సాధించుటకు వీలగును.

నదులలో గడ్డకట్టిన మంచు పలచగానుండినచో సామగ్రితో సహా దాటునపుడు భారము తగజాలని పరిస్థితిని చక్కబెట్టుటకు రషియనులకు మూడు ఉపాయములు కలవు.

ఆ పలుచటి గడ్డమీదుగా చాలానీళ్లు పోసిన ఆ నీళ్లుగూడ గడ్డకట్టి మంచుగడ్డ దట్టమగును. ఆకాశమునుండి పడు మంచు గడ్డగట్టిన నీటిపై పడనీయకుండినచో, గడ్డకట్టిన నీరు మరింత దట్టమగును, గట్టిపడును. ఇది రెండవ ఉపాయము.

